కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి చేయడం హేయమైన చర్య : గజ్జెల నాగేశ్

బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తీవ్రంగా ఖండించారు. ఇండ్లు కోల్పోయి కష్టాలలో ఉన్న హైడ్రా బాధితుల కన్నీళ్లను తుడవాలని వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ గుండాలతో దాడు చేయించడం సిగ్గు చేటని అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పై దృష్టి సారించాలని అన్నారు. సొంత ఇంటిని కోల్పోయిన ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన ముఖ్యమంత్రి గాలి మోటార్లు వేసుకొని (23 సార్లు) ఢిల్లీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడన్నారు. కేటీఆర్ కారుపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో బుల్డోజర్ పాలన నడుస్తుంది

బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: హైడ్రా పేరుతో హైడ్రామా సృష్టిస్తూ ప్రజలను కాంగ్రెస్ భయపెడుతోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. ప్రజాపాలన పేరుతో బుల్డోజర్ పాలన సాగుతోందని దుయ్యబట్టారు. ప్రజల్లో ధైర్యం నింపేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అంబర్‌పేటలో పర్యటించే సమయంలో ఆయన కాన్వాయ్‌పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం హేయమని అన్నారు. తాము తిరగబడితే కాంగ్రెస్ నాయకులు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రతీ కుటుంబం రోడ్డునపడే పరిస్థితి వచ్చిందని, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల కుటుంబాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా దాడులు చేయడం మానుకోవాలని సూచించారు.

మూసీ ప్రక్షాళ న పేరుతో భారీ దోపిడీ

బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు

ముషీరాబాద్, అక్టోబర్ 1: మూసీ పక్షాళన పేరు భారీ దోపిడీకి కాంగ్రెస్ సర్కార్ పథకం వేసిందని బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు ఆరోపించారు. గతంలో 50 వేల కోట్లకు టెండర్ అయిన పనులను లక్షా యాభైవేల కోట్లకు పెంచి అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రాజెక్టు పక్షాళన పేరుతో స్థానికంగా ఉన్న పేదలను తరలించడం తగదని, ఒక్కో కుంటుబానికి పరిహారం, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తరువాతనే ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో కొంత మందిపైన చర్యలు తీసుకొని, మరికొందర్ని చూసీ చూడనట్లు వదిలివేస్తుందని అన్నారు.

ఎమ్మెల్యే గోపాల్ నివాసానికి మాజీ మంత్రి కేటీఆర్

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి భోజనం చేస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, మాగంటి గోసీపాథ్ తదితరులు

ఎమ్మెల్యే ముఠా గోపాల్ తనయుడు, కోడలు, మనుమరాలితో మాజీ మంత్రి కేటీఆర్

చిక్కడపల్లి, అక్టోబర్1 : గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాసానికి మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రావడంతో ముషీరాబాద్ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహా ఆధ్వర్యంలో లంచ్ ఏర్పాటు చేశారు. కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, సుధీర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి మహమూద్ అలీ తదితరులు వచ్చారు. లంచ్ అనంతరం ముఠా గోపాల్ తనయుడు, ముఠా జయసింహా బీఆర్ఎస్ నాయకులను కేటీఆర్‌కు కల్పించారు. దీంతో ఎమ్మెల్యే నివాసం వద్ద సందడి నెలకొంది.

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చేకుట్ర..

సుందరీకరణ పేరుతో మూసీ పరీవాహక ప్రాంతంలో పేదలు, మధ్య తరగతి ఇండ్లు కూల్చే కుట్ర చేయడం దారుణమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారని అన్నారు. మూసీ పరీవాహక బీస్తీల్లో 30, 40 ఏండ్ల నుంచి నివాసం ఉంటున్న పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లు కూల్చి నీడ లేకుండా చేయాలని ప్రభుత్వం చూస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆందోళనలు, అక్రందనలతో హైదారబాద్ అల్లకల్లోంగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు పేరిట లక్షల మంది రోడ్డున పడేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సీఎం కేసీఆర్ పాలనలో ప్రశాంతంగా ఉన్న నగరంలో నేడు అల్లకల్లోంగా మారిందన్నారు. మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, రాకేశ్‌కుమార్, ముఠా నరేశ్, శంకర్ ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, ముఠా శివసింహా, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలి

ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట, సెప్టెంబర్ 1 : తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తనను కలిసి జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు సూచించారు. జెక్‌కాలనీలో జరిగే బతుకమ్మ వేడుకలకు ఒక ప్రత్యేకత ఉందని అన్ని వీధుల్లో కొనసాగేలా ఒక్కో రోజూ ఒక్కో వీధిలో జరుపుతూ వందలాదిగా కాలనీ వాసులను ఒకతాటిపైకి తెస్తున్న జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులను అభినందించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి ఎస్.అన్నపూర్ణల నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు మంగళవారం పెద్దసంఖ్యలో తరలి వెళ్లి ఎమ్మెల్యే తలసానిని ఆయన నివాసంలో కలిసి వేడుకలకు హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, జెక్‌కాలనీ ఫెడరేషన్ ప్రతినిధులు సురేశ్‌గౌడ్, విశ్వనాథనాజులతో పాటు ఉత్సవ కబిటీ ప్రతినిధులు భాగ్యలత, హైమావతి, క్రిష్ణకుమారి, హరిత, శ్రీదేవి, సుజన తదితరులున్నారు.

3 నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు

చిక్కడపల్లి,అక్టోబర్1 : వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో 3 నుంచి 12వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి మాచర్ల దేవనాధం తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయం ప్రాంగణంలోని శ్రీ భువనేశ్వరీదేవి అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయడం జరుగుతుందని తెలిపారు

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ముషీరాబాద్, అక్టోబర్ 1: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బుధవారం అడిమెట్ డివిజన్ వడ్డెర బస్తీ కమ్యూనిటీహాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ స్టేట్ కౌన్సిల్స్ సభ్యుడు శేషసాయి ఒక ప్రకటనలో తెలిపారు. సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని. అన్ని రకాల వైద్యపరీలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఓయూలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు కల్పించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో వేడుకలను నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గిరిజన నిరుద్యోగులకు పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నవీన్‌నాయక్, రాజేందర్‌నాయక్, పవన్‌నాయక్, సుశీల్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా డిగ్రీ విద్యార్థుల ప్రెషర్స్, ఫేర్ వెల్ డే

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో శిల్పా రామేశ్వర్‌గౌడ్ దంపతులు, కార్పొరేటర్ సామల హేమ, ప్రొఫెసర్ రామచంద్రం

సికింద్రాబాద్, అక్టోబర్1: సీతాఫల్‌మండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రెషర్స్, ఫేర్ వెల్ డే కార్యక్రమం మంగళవారం సీతాఫల్‌మండి లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో కోలాహలంగా జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా కాలేజీలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలకడంతో పాటు డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ తనయుడు రామేశ్వరగౌడ్ ఆయన సతీమణి శిల్పాగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గానికి జూనియర్, డిగ్రీ కాలేజీలను సాధించిన ఘనత పద్మారావుగౌడ్ కే దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభను చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

కరపత్రం ఆవిష్కరణ

అమీర్‌పేట్, అక్టోబర్ 1: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో జరుగనున్న శ్రీ దేవీ నవరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ ఈవో బొల్లంపల్లి క్రిష్ణ మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు అమ్మవారు ఏయే రోజుల్లో ఎటువంటి అలంకరణలతో దర్శనమిస్తారనే విషయాలతో పాటు చండీహోమం, సామూహిక శ్రీ లక్ష్మి కుంకుమార్చన, మహా పూర్ణాహుతి పూజలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారం ఈ కరపత్రం ద్వారా భక్తులకు అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మహంకాళి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

బేగంపేట్ అక్టోబర్ 1: ప్రతిష్టాత్మక సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో రేపటి నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. అమ్మవారు ఒక్కో రోజూ ఒక్కో అలంకరణతో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాల సంధర్భంగా భక్తులు ఈ పూజల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. అమ్మవారి అలంకరణ ఉదయం 9 గంటలకు ఉంటుందని భక్తులు, ఉదయం, సాయంత్రం అమ్మవారిని దర్శిం చు కునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో దేవాలయం ఫౌండర్ సభ్యులు సురిటి కామేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఎన్‌టీపీసీ చేయూత

బూట్లు అందజేసిన ఎన్‌టీపీసీ జీఎం పాణిగ్రాహి

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 1 : పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తమ సంస్థ చేయూతనందిస్తుందని ఎన్‌టీపీసీ సంస్థ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ పాణిగ్రాహి అన్నారు. మంగళవారం సీఎస్ఆర్‌లో భాగంగా భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు బూట్లు, సాక్స్‌లు, బ్యాగులు, టీ షర్టులు, పాఠశాలకు అల్మారాలు, కుర్చీలు, టీ బుళ్లను అందజేశారు. కొత్తగా ఏర్పడిన 'పాఠశాల అభివృద్ధి కమిటీ' అధ్యక్షుడు ఈ.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిస్టులమైన తాము పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్నామని, ఎన్‌టీపీసీ లాంటి పెద్ద సంస్థ అందిస్తున్న ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌టీపీసీ సంస్థ సీనియర్ మేనేజర్‌లు ప్రియాంక, గౌతమ్ సింగ్ బాటి, పాఠశాల హెచ్ఎం జీ.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవం

వయోవృద్ధులను సన్మానిస్తున సంఘం నాయకులు

చిక్కడపల్లి, అక్టోబర్1 : తెలంగాణ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లిలోని ఆ సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పై వయస్సు గలవారిని సన్మానించారు. సంఘం అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సారంపల్లి మల్లారెడ్డి, రామాజారావు, బాబ్జీ వెంకటాచలం, మోతుకూరి నరహరి, బి. కళావతి, సరస్వతి, భాస్కర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూపురాణి సీతారాం, పి. నారాయణరెడ్డి, ఎల్. అరుణ, బి.జెం. రెడ్డి, ఎల్ బ్రహ్మచారి, స్వామి, విద్యావతి, మస్తాన్ రావు, రాధాకృష్ణ, స్వరాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

భారతీయ కళా మహోత్సవ్ వేడుకలు

కళా మహోత్సవ్ వేడుకల్లో నృత్యం చేస్తున్న యువతులు

బొల్లారం,అక్టోబర్ 1: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవ్ మూడో రోజు యువత సందడి చేశారు. రేపటి నుంచి దసరా పండుగ సందర్భంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళా మహోత్సవ్ వేడుకలను సందర్శించినట్లుగా నిలయం అధికారి రజినీ ప్రియ తెలిపారు. ఈ వేడుకల్లో ఈశాన్య రాష్ట్రాల కళలు, కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు, వారి సంస్కృతిని గూర్చి తెలుసుకున్నారు.

ఉత్సవాలకు రావాలని ఆహ్వానం

సికింద్రాబాద్,అక్టోబర్1: అమ్మ వారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశ్వశాంతి యువజన సంఘం నేతలు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమను మంగళవారం ఆహ్వానించారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బీద లబస్తీ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో జరిగే నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని అధ్యక్షుడు నందారం సీతారాం హేమను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సలహాదారు జీఎం మల్లేశ్, గోవింద్ కాకా, రాజమౌళి, లక్ష్మణ్, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత

మారేడ్‌పల్లి, అక్టోబర్ 1: సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఉద్యమకారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్దాల నర్సింహ అందజేశారు. మహాత్మాగాంధీ నగర్ ప్రాంతానికి చెందిన కె. మా రెమ్మకు రూ. 43.500, అడ్డగుట్టకు చెందిన జి. కట్టమల్లు కు రూ.18,000 మంజూరు కాగా ఆ చెక్కులను వారి వారి నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు.

బీసీఏ రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.200 అపరాధ రుసుముతో కలిపి ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించాలని అన్నారు. ఈ నెల 2వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

ఐదేండ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షా తేదీల్లో మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంపఓ ఓరియంటల్.. పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాము లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ 2, 4 సెమిస్టర్ రెగ్యులర్, 1, 2, 3 సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పై అన్నింటి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

ఎం.పి అనిల్‌కు ఆహ్వానం

అమీర్‌పేట్, అక్టోబర్ 1 : సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో జరిగే దసరా నవరాత్రి వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ దేవాలయ ఈవో జి.సత్యనారాయణ, ఆలయ ముఖ్య అర్చకులు పరాశరం రవీంద్రాచార్యులు మంగళవారం రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్.బి.నరేశ్, బి.వేణుగౌడ్ ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 1: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుండ్ల పోచంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సెప్టెంబర్ 30వ తేదీన గుర్తు తెలియని ఓ వ్యక్తి రైల్లోంచి జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది వ్యక్తిని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వయసు 55 సంవత్సరాలు ఉంటాయని, బ్లూ కలర్ ప్యాంట్, చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకులు, విద్యార్థులు

సెంట్ ఆడమ్స్‌లో పాఠాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు

ముషీరాబాద్/ చిక్కడపల్లి, అక్టోబర్1 : చిక్కడపల్లిలో సెంట్ ఆడమ్స్‌లో పాఠాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. సెంట్ ఆడమ్స్ పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక అని అన్నారు. బతుకమ్మ వేడుకల్లో స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఇన్‌చార్జి గిరిజ, వాసవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో పర్యటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును వెనిశెట్టి సుధాకర్ గుప్తా కలిశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఉన్నారు.

– ముషీరాబాద్

ప్రజా సంఘాలతో హైడ్రా కమిటీ ఏర్పాటు చేయాలి

ప్రజా సంఘాలతో హైడ్రా కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ.. తెలంగాణ కామెన్ ఫోరం వ్యవస్థపక అధ్యక్షులు వంగరి చంద్రయ్య, నందికంటి రవి మంగళవారం హైడ్రా కమిషనర్ ఎ. రంగనాథ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇండ్ల కూల్చివేతలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతున్నదని కమిషనర్‌కు వివరించారు. ప్రజల్లో నష్ట పరిహారం విషయంలో నమ్మకం కలిగించడానికి ప్రజా సంఘాలతో న్యాయకమిటీ వేసి తెలంగాణ కామన్ మెన్ ఫోరం సంస్థకు స్థానం కల్పించాలని కోరారు. – మారేడ్‌పల్లి, అక్టోబర్ 1

సంస్కృత అకాడమీని సందర్శించిన పీర్ కమిటీ

అకాడమీ కార్యకలాపాలను వివరిస్తున్న డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: ఉస్మానియా యూనివర్సిటీలోని సంస్కృత అకాడమీని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన మూల్యాంకన కమిటీ (పీర్ కమిటీ) సందర్శించింది. సంస్కృత భాషా వ్యాప్తికి నిరంతరం శ్రమిస్తున్న సంస్కృత అకాడమీ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయంతో నడుస్తోంది. ప్రొఫెసర్ నీలకంఠం మార్గ నిర్దేశంలో సంస్కృత భాషాభివృద్ధికి అకాడమీ విశేష కృషి చేస్తోందని కమిటీ సభ్యులు ప్రశంసించారు. నాలుగేండ్ల కాలంలో 75కు పైగా పుస్తకాలను ముద్రించారని గుర్తు చేశారు. తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ సత్యనారాయణ నాయకత్వంలో వచ్చిన ముగ్గురు సభ్యుల బృందంలో ఢిల్లీలోకి కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దేవానంద శుక్లా, జామై మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జయప్రకాశ్ నారాయణ్ ఉన్నారు.

అక్కినేని రంగస్థల పురస్కారాల ప్రదానం

అభినందన సాంస్కృతిక అధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ భవానీప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కినేని రంగస్థల పురస్కారాలను అందజేశారు. సినీనటుడు సుబ్బరాయశర్మ, మల్లాది భాస్కర్, లంకా లక్ష్మీనారాయణలకు పురస్కారాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వోలేటీ పార్వతీశం, నిర్వహణ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి భవాని, కిశోర్ పాల్గొన్నారు. – ముషీరాబాద్

'గాంధీ'ని సందర్శించిన టీజీఎంఎస్ఐడీసీ ఎం.డి.

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 1 : తెలంగాణ వైద్య విద్యా, మౌలిక సదుపాయల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.హేమంత్ సహదేవ్ రావు మంగళవారం గాంధీ దవాఖానను సందర్శించారు. సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్.రాజకుమారి, ఆర్ఎంఓలు, పరిపాలనాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. దవాఖానలో మందులు, ఈ-ప్రొక్యూర్‌మెంట